నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 10, మే 2024 | 8 పేజీలు



# పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి




- ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీస్
- జిల్లా ఎస్పీ చందనా దీప్తి

8లో...




# జీహాద్‌కు.. అభివృద్ధికి మధ్యనే ఎన్నికలు

- కుటుంబపాలనను అంతం చేయాల్సిందే ..
- రాహుల్‌గాంధీ సంతకాన్ని కాంగ్రెస్ అభ్యర్థి ఫోర్జరీ
- కాశ్మీర్‌కోసం ప్రాణాలిచ్చే యువత భువనగిరిలో ఉన్నారు
- బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లు ఒక్కటే
- జనసభకు భారీగా తరలి వచ్చిన కాషాయ పార్టీ శ్రేణులు
- బూర నర్సయ్యగౌడ్ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
- కార్యకర్తల్త ఉత్తేజం నింపిన అమిత్‌షా ప్రసంగం
- ఎటు చూసినా ప్రధాని, అమిత్‌షాల బొమ్మలు, ప్లకార్డులు
- నీళ్ళు, నిధులు, నియమకాలు పేరిట దోపిడి
- పది స్థానాలు గెలిపిస్తే తెలంగాణను నెంబర్ వన్‌లో ఉంచుతాం
- కేంద్ర హోం మంత్రి అమిత్‌షా



భువనగిరి, ప్రభాతవార్త : జీహాద్‌కు.. అభివృద్ధికి మధ్య ఈ ఎన్నికలు జరుగుతున్నాయని, కుటుంబ పాలనను అంతం చేయాల్సిందేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పిలుపునిచ్చారు. గురువారం ఆయన భువనగిరి మండలం రాయగిరి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అమిత్‌షా సభ ప్రాంగణానికి రాగానే జై శ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగాయి. అమిత్‌షా జై శ్రీరామ్ అనే నినాదంతోనే తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ ఎన్నికలు కుటుంబపాలనకు, భారతీయ కుటుంబానికి మధ్య జరుగుతున్నాయని అన్నారు. కాశ్మీర్ కోసం ప్రాణాలు ఇచ్చే యువత భువనగిరి నియోజకవర్గంలోనే ఉన్నారని, బీఆర్ఎస్, ఎంఐఎం కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని ఆయన ఆరోపించారు.


2వ పేజీలో...



# పెరిగిన ఓటర్లు

- ఈవీఎంల కేటాయింపు ప్రక్రియ పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్
- కేంద్రాల వారిగా బ్యాలెట్ యూనిట్లు కేటాయింపు





ప్రభాతవార్త, సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల పరిధిలో ఓటర్లు పెరిగారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల తర్వాత ఓట్ల నమోదును పరిశీలిస్తే భారీ సంఖ్యలో ఓటర్లు నమోదు అయ్యారు. ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ప్రస్తుతము రెండు లోక్ సభ స్థానాల పరిధిలో 35,34,050 మంది ఓటర్లు ఉన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు కూడా అర్హులను ఓటర్లుగా నమోదు చేయించడంలో క్షేత్రస్థాయిలో సిబ్బందిని పురమాయించారు. గ్రామాల్లో బీఎల్వోలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు 18 సంవత్సరాలు నిండిన వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించడంలో సఫలీకృతమయ్యారు. గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అర్హులైన వారిని గుర్తించి ఇంటికి వెళ్లి చైతన్యపరిచి ఓటర్లను నమోదు చేయించారు.

2వ పేజీలో...

# ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా ఎస్‌హెచ్ రాహుల్ బొజ్జ నియామకం




8లో...

# సజావుగా హోమ్ ఓటింగ్ నిర్వహణ

- హోమ్ ఓటింగ్ ద్వారా జిల్లాలో 665 మంది పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు



8లో...

# జీహాద్ .. అభివృద్ధికి మధ్య జరుగుతున్న ఎన్నికలు














మొదటి పేజీ తరువాయి

నీళ్ళు, నిధుల, నియామకాల పేరిట తెలంగాణ ప్రాంతంలో దోపిడి జరిగిందని పది స్థానాలు గెలిపిస్తే తెలంగాణను నెంబర్ 1 స్థానంలో నిలబెడతామని అన్నారు. రాహూల్‌గాంధీ సంతకాన్ని భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి ఫోర్జరీ చేశారని అమిత్‌షా ఆరోపించారు. మోడీ పదేండ్ల పరిపాలన పూర్తి మెజార్టీతో ప్రజలకు సుభిక్షమైన పరిపాలన అందించడం జరిగిందని, బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లీంల రిజర్వేషన్‌లు తొలగించి ఆ రిజర్వేషన్‌లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మోడీ చెప్పిందే చేస్తాడు. చేసేదే చెపుతాడు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టారు. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ నేడు మనదై పోయిందన్నారు. నక్సలిజాన్ని రూపుమాపి దేశాన్ని సురక్షితం చేశాడని హైద్రాబాద్‌లో విమోచన దినం జరపకుండా అడ్డుకోవడంతో పాటు సీఏఏకు వ్యతిరేకంగా నిలిచిన పార్టీలకు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చివరకు హిందువుల ఆరాధ్య దైవం అయిన అయోధ్యలో నిర్మించ తలపెట్టిన రామమందిరాన్ని సైతం వ్యతిరేకించిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. దేశవ్యాప్తంగా 1500 టెక్స్‌టైల్స్ పార్కులను ఏర్పాటుతో పాటు కేంద్రం అనేక ఉపాధి కల్పన పనులు కల్పించడంతో పాటు జాతీయ రహదారులను నిర్మించడం జరిగిందని అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేదల పక్షాన నిలబడ్డారని అన్నారు. సూర్యాపేట నుంచి సిద్ధిపేట వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజల ముందకు వచ్చే కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బూర నర్సయ్యగౌడ్ గెలుపుతోనే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేస్తే నరేంద్రమోడీకు ఓటు వేసినట్లేనని, అది అభివృద్ధికి పట్టం కట్టినట్లు అవుతుందని అన్నారు. షరియత్, కురాన్ ఆధారంగా తెలంగాణను నడిపిస్తున్నారని, అటువంటి పార్టీలకు గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రజలు ఎన్‌డీఏ కూటమికి 400ల సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు నిలువెత్తు నిదర్శనం మూడు విడతలుగా జరిగిన పోలింగ్ సరళినే నిదర్శనం అన్నారు. రాగిడి ప్రాంగణంలో కాషాయ జెండాల తోరణాలతో నిండిపోయాయి. అమిత్‌షా ప్రసంగం చేస్తున్న సమయంలో జై శ్రీరామ్, భారత్‌మాతాకీ జై అంటూ నినాదాలతో సభా ప్రాంగణంతో మారుమ్రోగాయి. రాబోయే నాలుగు రోజులు అప్రమత్తంగా ఉండి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ గెలుపు కోసం పార్టీ కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని అమిత్‌షా పిలుపునిచ్చారు. అమిత్‌షా రాకతో బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపినట్లు అయ్యింది. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కంకినేని వెంకటేశ్వరరావు, గొంగిడి మనోహర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్, పార్లమెంట్ ప్రభారీ పాపారావు, పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, గూడూరు నారాయణరెడ్డి, పడాల శ్రీనివాస్, జిల్లా ప్రదాన కార్యదర్శులు కే.చందామహేందర్‌గుప్తా, ఎన్నం శివ, ఉటూకురు అశోక్, బీజేపీజిల్లా కోశాధికారి భూక్య సోమనర్సయ్యగుప్త, నాయకులు బొట్టు కృష్ణయ్య, పాకా రాజేందర్‌రెడ్డి, పీ.వీ.శ్యాంసుందర్‌రావు, కొణతం నాగార్జునరెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, గౌడి శ్రీనివాసగుప్త, బొట్టు అబ్బయ్య, మదుకర్‌రెడ్డి, పోశం సోమయ్య, చెరిగే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన ఓటర్లు

మొదటి పేజీ తరువాయి

దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఓటర్ల సంఖ్య పెరిగింది. 2019 లోక్‌సభ ఎన్నికల ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే రెండు లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో 3,21,213 మంది ఓటర్లు పెరిగారు. ప్రస్తుతము పెరిగిన ఓటర్ల పై కూడా అభ్యర్థుల గెలుపు ఓటములు ఆధారపడి ఉన్నాయి. కొత్తగా నమోదైన ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో వివిధ పార్టీల అభ్యర్థులు తలమునకులయ్యారు. ఆయా పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ కొత్త ఓటర్లను సైతం ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఒకవైపు అధికారులు ప్రయత్నం చేస్తుండగా మరోవైపు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటర్ల జాబితా ప్రకారం ప్రస్తుతము నల్లగొండ లోక్‌సభ పరిధిలో 1,40,155 మంది ఓటర్లు పెరిగారు. ఇందులో మహిళలు 79,844 మంది, థర్డ్ జెండర్ 49 మంది పెరిగారు. భువనగిరి నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలు సైతం పెరిగాయి. మొత్తంగా 2,141 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ లోక్‌సభ స్థానం పరిధిలో అధికంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3,39,341 మంది ఓటర్లు ఉన్నారు. భువనగిరిలో అతి తక్కువగా 2,20,596 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ విషయానికికొస్తే భువనగిరిలో ఒక్కరే ఉన్నారు. నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గంలో అధికంగా 56 మంది థర్డ్ జెండర్ ఓటర్లు నమోదు అయ్యారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 17,25,465 మంది ఓటర్లు ఉండగా, భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 18,08,585 మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గంలో 169 మంది థర్డ్ జెండర్ ఉండగా, భువనగిరి పరిధిలో 79 మంది థర్డ్ జెండర్ ఓటర్లు నమోదు అయ్యారు. ఇది ఇలా ఉండగా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల కేటాయింపు పూర్తి చేశారు. అదనపు బ్యాలెట్ యూనిట్లు కూడా కేటాయించారు. భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో మూడు బ్యాలెట్లు యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. నల్లగొండ లోక్‌సభ పరిదిధిలో రెండు బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. అధిక శాతం పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. సమసస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను కేటాయించారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌ను నిరంతరము పరనయవేక్షిస్తారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరు నిర్భయంగా, ప్రలోభాలకు లొంగకుండా, స్వేచనచగా వినియోగగించుకోవాలని స్వీప్ కార్యక్రమంలో భాగంగా అధికారులు బైకు ర్యాలీలు కూడా నిర్వహించారు. ప్రధానంగా నియోజకవర్గ కేంద్రాల్లో ఈ ర్యాలీలు చేపట్టి ఓటర్లను చైతన్యపరిచారు. ర్యాలీలలో ఉత్సాహంగా పాల్గొన్న శాఖల అధికారఉలకు జ్ఞాపికలను అందజేశారు. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్ ఓటు గడువును మరో రెండు రోజులు పెంచారు. ఈ నెల 10 వరకు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేలా అవకాశం కల్పించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బంది,పోలీసులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని సూర్యపేట జిల్లా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు కోరారు. పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయడంతో పాటు అంతర్ రాష్ట్ర చెక్ పోస్టలపై గట్టి నిఘా ఉంచారు. పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో అధికారులు, పోలీసులు డేగ కన్ను ఉంచారు. అంతే కాకుండా ఈ సారి పోలింగ్ కేంద్రాలు కూడా పెరగడంతో ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి పోలింగ్ సమయము దగ్గర పడతుండడంతో అధికారులు పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు.

# అమిత్‌షాను కలిసిన మండల వెంకన్న

**కట్టంగూర్, మే 9,ప్రభాతవార్త :** భువనగిరిలో జరిగిన బిజెపి ప్రచారసభకు విచ్చేసిన బిజెపి జాతీయ నాయకులు, కేంద్ర హోంశాఖామంత్రి అమిత్‌షాను గురువారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకన్న మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షాను కలవడం ఎంతో సంతోషంగా ఉందని, ఈసందర్భంగా భువనగిరిలో బిజెపి జెండాను ఎగురవేయాలని అమిత్‌షా ఆదేశించినట్లు తెలిపారు.



# బిజెపి నేతల ఇంటింటి ప్రచారం

**కట్టంగూర్, మే 9,ప్రభాతవార్త :** ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ నుంచి బిజెపి తరపున పోటీచేస్తున్న బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని పరడ, ఈదులూరు,కట్టంగూర్ తదితర గ్రామాల్లో బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్, బిజెపి దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్, జిల్లా నాయకులు కోమటి భాస్కర్, ముడుసు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, పులకరం శంకర్, చెల్కపల్లి నర్సింహ, చిలుకుల రాములు, నిమ్మనగోటి రాములు, బ్రహ్మాచారి, ఒరుగంటి రమేష్,కొండ బిక్షం, పిచ్చిరెడ్డి, బెజవాడ సంతోష్, లక్ష్మి, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలి

*చౌటుప్పల్, మే 9 ప్రభాతవార్త*

ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంలు అన్నారు. పట్టణంలో శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల సహకారంతో బొల్లోర్ఘు సందీప్‌కుమార్, ఎరుకలి నరేష్, చింతకింది శ్రీను, మామిడి శివకుమార్‌గౌడ్, సింగన్నబోయిన రమేష్, వరికుప్పల తోనేశ్వర్‌ల ఆధ్వర్యంలో గురువారం ఉదయం నా ఓటు నా బాధ్యత అనే నినాదంతో పట్టణంలో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంను కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ఓటు హక్కుతోనే సాధ్యమౌతుందన్నారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ స్థానిక ఆర్టీసి బస్టాండ్ నుంచి వలిగొండ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణగౌడ్, తాడూరి పరమేష్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బొబ్బిళ్ల మురళి, సుర్వి నర్సింహా గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, బొంగు జంగయ్యగౌడ్, వరగంటి మహేందర్, బొబ్బిళ్ల సుభాష్, చెరుకు శివ, మహ్మద్ గౌస్, తడకమల్ల రామలింగం, కొండ రాజు, కళాశాల అధ్యాపకులు ఆంజనేయులు, తిరుమలేష్, దయాకర్, శ్రావణ్‌కుమార్, పెద్ద సంఖ్యలో యువకులు తదితరులున్నారు.




# నేరాలు-దారుణాలు

## కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

*హాలియా, ప్రభాతవార్త, మే 9:*

కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన హాలియా మున్సిపాలిటీ మిర్యాలగూడ రోడ్డు మహింద్రా షోరూం వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హాలియా నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తున్న టీఎస్ 10 ఈజే 3220 నెంబర్ గల కారు అతివేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న టీఎస్ 05 ఎప్ఎన్ 5978 నెంబర్ గల బైక్‌ను ఢీకొట్లటడంతో బైక్‌పై ఉన్న రసూల్‌గూడ నల్లగొండకు చెందిన తీగల శివశంకర్‌కు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. శివశంకర్‌కు తలపై ఇతర చోట్ల తీవ్ర గాయాలు కావడంతో నల్లగొండలోని అస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. శివశంకర్ ట్రాక్టర్ మోకానిక్ పని చేస్తున్నట్లు తమ్ముడు గౌతం గురువారం కారు డ్రైవర్‌పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. సతీష్‌రెడ్డి తెలిపారు.

## రైతులు అధైర్య పడవద్దు : ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, మే 9 ప్రభాతవార్త*



రైతులు పండించిన పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఎవ్వరూ అధైర్య పడవద్దని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పల్లెగూడెం, రుద్రవెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. వారి సమస ంయలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను సైతం కొనుగోలు చేస్తామన్నారు. లారీల సమస్య ఉన్న దృష్ట్యా కాంటాలు ఆలస్యంగా సాగుతుందని పలువురు రైతులు తమ దృష్టికి సమస్యను తీసుకురాగా లారీ యజమానులతో మాట్లాడి సమస్యను పరిస్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డిసిసి నాయకులు పంజాల రామాంజనేయులు, పొటోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగల్‌రెడ్డి, సుర్కంటి సత్తిరెడ్డి, చెరుకు అచ్చయ్యగౌడ్, గడ్డం బాలక్రిష్ణగౌడ్ తదితరులున్నారు.

## కార్డేన్ అండ్ సెర్చ్

– ద్విచక్ర వాహనాల స్వాధీనం సిఐ



**నాగారం, మే 9, ప్రభాతవార్త :**మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో సాయంత్రం 6 గంటల నుండి కార్టన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సహకారంతో విజయవంతంగా నిర్వహించామని నాగారం సిఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, లోక్‌సభ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజల్లో మనోధైర్యాన్ని నింపడం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యము అని తెలిపారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి అనుమానస్పద వ్యక్తులు, నిషేదిత ఆయుధాలు, వస్తువులు, అక్రమంగా నిల్వవుంచిన మధ్యం, నిషేదిక నాటు సారా, గంజాయి గురించి ఆరా తీయడం జరిగిందని తెలిపారు. సెర్చ్ ఆపరేషణలో సరైన ధృవపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు ఒక కారు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగారం ఎస్సై పి.వెంకట్ రెడ్డి, తిరుమలగిరి ఎస్సై సత్యనారాయణ గౌడ్ ఏ ఎస్సైలు వెంకటరాములు, జందార్ వెంకటయ్య, పోలీసు సిబ్బంది యల్లయ్య, నారాయణరెడ్డి రవీందర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ముత్తినేని వీరయ్యకు ఘన స్వాగతం

*కేతేపల్లి, మే 9, ప్రభాతవార్త:*



పెరిక కుల కార్పొరేషన్ సాధన సమితి అసోసియేషన్ అధ్యక్షుడు ఎక్స్ జెడ్పిటిసి కోట మల్లికార్జున్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ముత్తినేని వీరయ్య చీకటిగూడెం రావడం జరిగింది. వారికి మన గ్రామస్తులు పెరిక కులస్తులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కేతేపల్లి 2 ఎంపిటిసి మరియు నకిరేకల్ నియోజకవర్గ పెరిక సంఘం అధ్యక్షులు దాచేపల్లి నర్మదా నాగేశ్వర్‌రావు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట పుల్లయ్య, చీకటిగూడెం గ్రామశాఖ అధ్యక్షులు కోట శ్రీనివాస్, సింగిల్ విండో డైరక్టర్ చింత వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట పూర్ణచంద్రరావు, వార్డు మెంబర్‌లు ముత్తినేని నర్సయ్య, వడ్డే ప్రవీణ్, మాజీ వార్డు మెంబర్ కోట సైదయ్య, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ కూడా వీరయ్యకి ఘన స్వాగతం పలికారు.

## వ్యక్తి దారుణ హత్య

*కొండమల్లేపల్లి, మే 9 ప్రభాతవార్త:*



ఆరుబయట నిద్రిస్తున్న వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఆంగోతు తండాలో గురువారం చోటు చేసుకుంది. సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అంగోతు తండాకు చెందిన అంగోతు జగ్రు(50) తండ్రి మాధ్య బుధవారం రాత్రి 11.30గంటల సమయంలో తన ఇంటి ముందు మంచంలో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు మరణాయుధాలతో వచ్చి జగ్రు తలపైన బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ ధనుంజయ తెలిపారు. అంగోతు జగ్రును దారుణంగా హత్య చేసిన వ్యక్తుల ఎంతటి వారైనా సరే పట్టుకుని చట్టపరంగా కఠినంగా శిక్షిస్తామని సీఐ ధనుంజయ తెలిపారు. హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు ఐడీ పార్టీ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. మృతుడికి నలుగురు కూతురులు, ఒక కుమారుడు ఉన్నాడని, ముగ్గురు కూతురుల వివాహం జరిగిందని తెలిపారు.

## బెల్ట్ షాపుల అమ్మకందారులూ... తస్మాత్ జాగ్రత్త

....అక్రమ మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

...ఎస్ఐ రంగారెడ్డి

*మర్రిగూడ,9మే,ప్రభాతవార్త:*




అక్రమ మద్యం బెల్ట్ షాపులలో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మర్రిగూడ ఎస్ఐ కె.రంగారెడ్డి హెచ్చరించారు.గురువారం మర్రిగూడ మండలంలోని తూర్పు తండాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పాతలావత్ నితిన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనివద్ద నుండి 36 కింగ్‌ఫిషర్ బీర్లను పట్టుకుని సీజ్ చేశారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఎవరుకూడా ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని, అక్రమ మద్యం విక్రయాలు జరుగకుండా సహకరించాలని అన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన చిరుమర్తి

**నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త** మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన దంతూరి చంద్రయ్య గౌడ్ భార్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి చంద్రయ్య కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తమ సంతాపాన్ని తెలిపారు.



# ఇంటర్ అడ్మిషన్‌ల ప్రక్రియ ప్రారంభం

**–జూన్ 1 నుంచి తరగతుల నిర్వహణ**

*నడిగూడెం,మే09, ప్రభాతవార్త :*

2024 –2025 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ మీడియట్‌లో ప్రవేశానికి గాను గురువారం అడ్మిషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ప్రభుత్వ ఎయిడెడ్, మైనార్టీ, కేజీబీవీ, గురుకుల, ప్రైవేటు, ఆర్‌జేసీ, మోడల్ స్పోర్ట్స్ తదితర కళాశాలల్లో ఇంటర్ బోర్డు అధికారులు జారీ చేసిన షెడ్యూల్‌ను అమలు చేసేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ చర్యలు తీసుంటున్నారు. ప్రైవేటు జూనియర్ కళాశాలలో యాజమాన్యాలు ప్రవేశాలకై ప్రకటనలు ఇస్తే పబ్లిక్ పరీక్షల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. కళాశాలల్లో విద్యార్థులు నమోదుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కోర్సుల్లో సెక్షన్‌ల వివరాలు, ఎంతమంది విద్యార్థులు అడ్మిషన్ అయ్యారు ..? తదితర వివరాలు రోజువారీగా నోటీసు బోర్డులపై ప్రదర్శించాల్సి ఉంటుంది. ఈ నెల 31 వరకు ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలి. జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్‌ల ప్రక్రియ మొదటి దశగా జూన్ 30 నాటికి పూర్తి చేయాలి. ఆ తరువాత రెండవ దశ షెడ్యూల్ విడుదల చేస్తారు. ఇంటర్‌నెట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న పదవ తరగతి మార్కుల మెమోను ధరఖాస్తు ఫారాలకు జత చేసి ఆయా కళాశాలల్లో అందజేయాల్సి ఉంటుంది. ప్రవేశం పొందే సమయంలో ఒరిజినల్ మెమోతో పాటు ట్రాన్స్ఫర్ సర్టిఫికేట్ అందజేయాలి. ప్రతి సెక్షన్‌లో 88 మందిని చేర్చుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు చేశారు. ప్రవేశం పొందే ప్రతి విద్యార్థి ఆధార్ సంఖ్యను పేర్కొనాలి. అదనపు సెక్షన్‌లు అవసరం అనుకుంటే ఇంటర్‌బోర్డు అనుమతి తీసుకోవాలి. ప్రవేశాల సమయంలో రిజర్వేషన్‌లు కల్పిస్తారు. ఇంటర్‌బోర్డు అదికారుల ఆదేశాలతో ప్రవేశాల ప్రక్రియను ప్రిన్సిపల్స్ ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులు సంఖ్య పెంపుకు చర్యలు తీసుకుంటున్నారు.

# ప్రతిభా పురస్కారాలు

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

2024 మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో 10 జీపీఏ సాధించిన కోదాడ హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని మండలాల ప్రభుత్వ స్థానిక సంస్థలు కేజీబీవీ ఆదర్శ పాఠశాలలు గురుకుల ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు జిల్లా కలెక్టర్‌చే ప్రశంసా పత్రాలు శుక్రవారం స్థానిక కేటీఎస్ పాఠశాలలో అందజేయునున్నట్లు ఎంఈఓ సలీం షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 జీపీఏ సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలిసి శుక్రబారం ఉదయం 10 గంటలకు కేటీఎస్ పాఠశాలలో హాజరుకావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మొత్తం 161 మంది విద్యార్థులకు కలెక్టర్‌చే ప్రశంసా పత్రాలు అందజేయబడతాయన్నారు.

# ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్లను చైతన్య పరచాలి

**–ఓటు మన జన్మ హక్కు: ఆర్డీఓ సూర్యనారాయణ**



**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్లను చైతన్యపరచాలని కోదాడ ఆర్డీఓ సిహెచ్.సూర్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సీసీ రెడ్డి పాఠశాల నుండి రంగా థియేటర్ వరకు నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఓటు ఎమన జన్మ హక్కు అన్నారు. ఓటర్లకు అత్యంత రక్షణ భద్రత కల్పిస్తామన్నారు. ప్రజాస్వామ్యం లో ఓటు వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అన్ని శాఖల నుండి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో కోదాడ తహసిల్దార్ సాయి గౌడ్, మున్సిపల్ కమీషనర్ రమాదేవి, ఎంఈఓ సలీం, షరీఫ్, పట్టణ సిఐలు రాము, ఎంపీడీవో రామచంద్రరావు, పలు శాఖల ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది, రేషన్ డీలర్లు, గ్యాస్ బాయిస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కొలువు .. పట్టణంలో నెలవు

*మునగాల ప్రభాతవార్త:*

మండలంలో కొలువు పట్టణాల్లో నెలవు సంఘటన మునగాలలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే మండల అధికారులు కింది స్థాయి సిబ్బంది మండల కేంద్రంలో కొలువు చేస్తూ పట్టణాలలో నివాసం ఉంటున్నారు. దీంతో ప్రజలకు అందుబాటులో ఉండకపోవటం, సమస్యలు పరిష్కరించకపోవడంతో ఇబ్బంది ఎదురు అవుతుంది. సమయపాలన పాటించబడటం గమనార్హం. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా సమస్యల తీరుగా ఉంటూ ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో కార్యదర్శుల తీరు చేస్తూ ఎప్పుడు వస్తారు, ఎప్పుడో వెళ్తారో తెలియని పరిస్థితి. దీనిపై పలువురు ప్రజలు ప్రశ్నించినప్పటికీ దబాయించి మాట్లాడటం, ఇష్టారాజ్యంగా వ్యవహరించడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు పలువురి తిరు, నిర్లక్ష్య వ్యవహారం పట్ల చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పండ్ల తోటల రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

*నడిగూడెం,మే09, ప్రభాతవార్త :*

రెండు, మూడు రోజులుగా వీస్తున్న ఈదురు గాలులకు మామిడితోటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. మామిడి తోటల్లోని చెట్లు ఇరిగి పోయాయని, మామిడి కాయలు నేలరాలి పండ్ల తోటల రైతులు నష్ట పోయినందున పరిహారం చెల్లించాలని కోరారు. పంట చేతికి వచ్చిన సమయం లో ఈదురు గాలులు రావడంతో ఆరుగాలం కష్టించి పండించిన మామిడి కాయలు నేలపాలు అయ్యాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతి బంధకం ఏర్పడడంతో పండ్ల తోటల రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారులు దెబ్బతిన్న పండ్ల తోటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. అదే విధంగా నిమ్మ తోటల రైతులు కూడా నష్టపోయినందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని ఏనుగుల వీరాంజనేయులు కోరారు.

# తనిఖీలలో ఆధారాలు లేని 18 లక్షలు

*నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త*



పార్లమెంటు సాధారణ ఎన్నికలు 2024 నియమావలి అమలు నేపథ్యంలో నిర్వహించే వాహనాల తనిఖీలలో వేవేరు వ్యక్తుల వద్దనుండి 18 లక్షల మేర దొరికినట్లు నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన వాహనాల తనిఖీలలో భాగంగా ఎలాంటి ఆధారాలు లేకుండా వివిధ వ్యక్తుల వద్దనుండి రూ.18,85,000/- రూపాయలు దొరకగా వాటిని పట్టుబడి చేసి ట్రెజరీకి పంపినట్లు తెలిపారు.ఎన్నికలు ముగిసే వరకు ఎవరూ కూడా ఎటువంటి ఆధారాలు లేకుండా రూ.50 వేల కంన్నా ఎక్కువ మొత్తంలో డబ్బును తమ వద్ద ఉంచకుండా చూసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.అదే విధంగా ఎవరైనా అనుమాస్పదంగా ఉన్నా , అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అనుమానం వచ్చినా తమకు సమాచారం అందించాలని కోరారు.

# కొనసాగుతున్న క్రీడా శిక్షణా శిబిరాలు

**–ఈ నెల 31 వరకు కొనసాగింపు**

*నడిగూడెం,మే09, ప్రభాతవార్త :*

జిల్లాలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు కొనసాగుతున్నాయి. ఈ నెల 1న శిభిరాలు ప్రారంభించారు. 31 వరకు కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. జిల్లాలోని పది చోట్ల వేసవి క్రీడా శిభిరాలు కొనసాగుతున్నాయి. 10 మంది శిక్షకులను నియమించి 450 మంది క్రీడాకారులకు క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. కరోనా నేపథ్యంలో 2019 –2020, 2020 –2021 రెండు విద్యాసంవత్సరాలు వేసవి క్రీడా శిభిరాలు నిర్వహించలేదు. 2022 నుంచి తిరిగి నిర్వహిస్తున్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు క్రీడలను శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొంటున్నారు. శిక్షకులకు గౌరవ వేతనం చెల్లిస్తున్నారు. మంచి క్రీడాకారులను తయారు చేసేందుకు క్రీడల్లో ప్రతిభను చాటుకునేందుకు వేసవి క్రీడా శిభిరాలు క్రీడాకారులకు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

# “వార్తా” కధనానికి స్పందన

## తాత్కాలికంగా మరమ్మత్తయిన రోడ్లు

శాశ్వత మొక్షం ఎప్పుడో....



**నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త** ఇటీవలి వార్తా దిన పత్రికలో ప్రచురితమైన “కొద్దిపాటి వర్షానికే రోడ్లు జలమయం” అనే కథనానికి స్పందన లభించింది.నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో చౌరస్తా వద్ద డ్రైనేజీలు అస్తవ్యస్తంగా నిర్మించడం వల్ల రోడ్డుపైకి వచ్చిన నీటివల్ల ఎర్పడ్డ కష్టాలను పత్రికలో ప్రచురించగా సదరు కాంట్రాక్టర్ అధికారులు స్పందించి వాహన చోదకులకు మరియు నివాసితులకు ఇబ్బందులు కలుగకుండా గురువారం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు.వార్తా పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపు కుంటున్నారు కానీ శాశ్వత పరిష్కారాలు ఎప్పుడు చూపుతారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# బస్సులు లేక తీవ్ర ఇక్కట్లకు గురైన భక్తులు

**ప్రతినెల రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయండి..భక్తులు**

**నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త** వేసవి సెలవులు, అమావాస్య కావడంతో మండలంలోని చెర్వుగట్టుకు భక్తులు పోటెత్తారు.కానీ భక్తుల అవసరాలకు రద్దీకి అనుగుణంగా ఆర్‌టిసి బస్సు సౌకర్యాలను కల్పించకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.చెర్వుగట్టుకు ప్రతినెల అమావాస్య జాతరకు,పౌర్ణమి తిధికి చేపట్టే మాసకళ్యాణం ఉత్సవాలను తిల కించేందుకు జిల్లా నలుమూలలనుండే కాకుండా హైద్రాబాదు మరియు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ క్షేత్రానికి వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటారు.కానీ ఇటు రావడానికైనా, తిరిగి వెళ్ళడానికైనా బస్సుల కొరత కారణంగా భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.బుధవారం, గురువారం బస్సులు లేక యల్లారెడ్డిగూడెం ఆర్చివద్ద, నార్కట్‌పల్లి బస్టాండులో వేలకొద్ది భక్తులు తమ గమ్యస్థానాలకు చేరుకోడానికి బస్సులకోసం నిరీక్షించారు. ఆర్‌టిసి అధికారులు ఇంత రద్దీని చూసి కూడా బస్సుల సర్వీసులను పెంచకపోవడంతో భక్తులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.ప్రతి నెల అమావాస్య, పౌర్ణమిలకు చెర్వుగట్టుకు బస్సు సర్వీసులను పెంచి ప్రయాణాలు సులభమయ్యేలా చూడాలని భక్తులు అధికారులను కోరుతున్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన బొడిగె అంజయ్య గౌడ్

*చిట్యాల రూరల్, మే 9, ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు వచ్చిన బిజెపి అగ్రనేత, కేంద్రహోంమంత్రి అమిత్‌షాను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు బొడిగె అంజయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అమిత్‌షాతో కరచాలనం చేసి ఘనంగా స్వాగతం పలికారు.

## రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామస్తుల ఆంధోళన

### రేషన్ షాపుకు తాళం వేసిన గ్రామస్తులు

నూతనకల్,9మే,ప్రభాతవార్త:

లబ్దిదారులతో అసభ్యంగా మాట్లాడుతున్న మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామ రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామస్తులు గత రెండు రోజులనుండి రేషన్ దుకాణానికి తాళం వేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ బియ్యం సక్రమంగా పంపిణి చేయడంలేదని ఆరోపించారు.ఉండవలసిన స్టాక్‌కు మించి అధికంగా ఉన్నందున అధికారులు డీలర్‌ను



గతంలో సస్పెండ్ చేసినా తీరు మారడంలేదన్నారు.వయసు పైబడినందున ఆయనను తొలగించి మరొకరికి అవకాశం ఇవ్వాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

## జిల్లాలో మామిడి కాయలకు మార్కెట్ లేక రైతుల ఇబ్బందులు

తుంగతుర్తి, మే 9 ప్రభాతవార్త:

జిల్లాలో మామిడికాయలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించక పోవడంతో మామిడి తోటలో యజమానులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మామిడి పూత నుండి కాయ వచ్చేంతవరకు లక్షలాది రూపాయలు మామిడి తోటలపై క్రిమిసంహారక మందుల కోసం వెచ్చిస్తే తీరా కాయలు తెంపి మార్కెట్ తరలిద్దామంటే జిల్లాలో మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది రైతులు దళారులను ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సూర్యాపేట జిల్లాలో మామిడి తోటలు ఎక్కువగా ఉన్నాయి. మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో అనేక మంది దళారులు పుట్టగొడుగుల్లా పుట్టుక వచ్చి హైదరాబాద్ రేటుకే మీ మామిడి కాయలను కొనుగోలు చేస్తామని రైతులను మోసం చేసి తీరా కాయలు దిగుమతి అనంతరం ధర ఎక్కువగా రాదని తాము చెప్పిన రేటుకే మామిడిని కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులు తప్పని పరిస్థితుల్లో అట్టి కాయలను దళారికే వి క్రయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మామిడి కాయల మార్కెట్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో మామిడి కాయల దళారీల దందా మూడు పూలు ఆరు కాయలుగా ఉందని మామిడి రైతుల వాపోతున్నారు. పండించిన మామిడి కాయలను మంచి ధర కోసం హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు తరలించాలంటే మామిడి రైతులకు రవాణా ఖర్చులు ఎక్కువ కావోస్తుండటంతో దళారుల మాటలు నమ్మి మామిడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఈ దందాలో మార్కెటింగ్ ఉన్నతాధికారుల ప్రమేయం ఉందని వారికి భారీ మొత్తంలో ముడుపులు అందుతున్నాయని మామిడి రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి ఉండాలి

### రాజకీయ విశ్లేషకులు వరకాల ప్రభాకర్

మిర్యాలగూడ, మే 9 ప్రభాతవార్త

రాజ్యాంగ పీటికలో ఉన్న అంశాలు ఏ ఒక్కటి కూడా ప్రస్తుతం అమలు కావడం లేదని ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడంకోసం దేశ ప్రజలు గొంతెత్తి నినాదించాల్సిన అవసరం ఉందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు వరకాల ప్రభాకర్ అన్నారు. గురువారం మిర్యాలగూడలోని ఐఎంఎహోల్ రామచంద్రగూడెంలో జనవిజ్ఞానవేదిక నాయకులు, డాక్టర్ మువ్వా రామారావు అధ్యక్షతన పదేళ్ల కేంద్ర పాలనలో ప్రజాజీవితందేశం భవిష్యత్ అనే అంశంపైన టీపిజేఎసి, ప్రజాసంఘాల అధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలకు లోబడి పరిపాలించాల్సిన పాలకులు ప్రజాస్వామ్యానికి అతీతంగా పాలిస్తున్న అంశాన్ని ప్రజలు గమనించాలని కోరారు. డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగమే ఐకాన్ అని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ సూత్రాల కట్టుబడి ఉండాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి, టిపి జాక్ నాయకులు రవీందర్‌లు మాట్లాడుతూ దేశంలో పేదరికం నిరుద్యోగం అదాయ సమానతల రూపొందించాల్సిన పాలకులు అదాయ అసమానతలు పెంచే కార్యక్రమాలను చేయడం సరైంది కాదన్నారు.



ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజు, బీసం రామయ్య, వేనేపల్లి పాండురంగారావు, జ్వాల వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు డబ్బీకార్ మల్లేష్, రవినాయక్, జనవిజ్ఞానవేదిక నాయకులు కొండల్‌రెడ్డి, సుదర్శన్, హుస్సేన్, బ్రహ్మానందరెడ్డి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

డిండి, మే 9,ప్రభాతవార్త

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఎస్ఐ అందించిన వివరాల ప్రకారం డిండి పోలీసులు గురువారం సాయంత్రం వాహనాలను తనిఖీలు చేస్తుండగా టిఎస్ 31టిఎ0479 నెంబర్‌గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా ఇసుకను తరలించినా వారికై కఠినచర్యలు ఉంటాయన్నారు. ఇసుక అక్రమ రవాణాపై తమకు సమాచారం అందించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.



## అక్రమంగా పెన్షింగ్ తొలగింపుపోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ, మే 9 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామానికి చెందిన అల్లుగబెల్లి సైదిరెడ్డి వ్యవసాయ భూమిలో ఉన్న పెన్షింగ్‌ను అక్రమంగా తొలగించారనిపోలీసులకు ఫిర్యాదు సంఘటన గురువారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం తడకమళ్ల గ్రామశివారులోని సర్వే నెం:718లో పట్టా భూమి ఉంది. ఈ వ్యవసాయ భూమిలో చుట్టూ ఉన్న పెన్షింగ్‌ను అదే గ్రామానికి చెందిన మొగిలిచర్ల తారకమ్మ, శ్రీను, పద్మ, సురేష్, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, పిచ్చయ్య, సావిత్రమ్మ, ఎలిజర్ల మంద్రయ్య, వెంకన్నలు అక్రమంగా తొలగించారు. సదరు వ్యక్తులు చేసిన పని వలన తనకు నష్టం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సూర్యాపేట వార్త

మోతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## నాగార్జున పాఠశాల విద్యార్థిని శాదం అనన్యరెడ్డిని సన్మానించిన కలెక్టర్

నూతనకల్,9మే,ప్రభాతవార్త:



ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 10జిపిఎ సాధించిన మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థిని శాదం అనన్యరెడ్డిని గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మెమెంటోను,ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవతరగతిలో కనబరిచిన ప్రతిభను అలాగే కొనసాగిస్తూ ముందుముందు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ జీవితంలో ఉజ్వల భవిష్యత్తుపై ముందడుగు వేయాలని వారు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాములు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్‌గౌడ్, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,విద్యార్థిని తల్లిదండ్రులు,ఇతర విద్యాశాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## తాటిచెట్టుపైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

ఆత్మకూర్(ఎస్),9మే,ప్రభాతవార్త:



తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రవ ాదవశాత్తు జారిపోవడంతో గీతక ార్మికుడికి గాయాలైన సం ఘటన గురువారం సాయ ంత్రం మండల పరిధిలోని పాత ర్లపాడులో జరిగి ంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామా నికి చెందిన గీత కార్మికుడు తండు కృష్ణయ్య రోజుమాదిరిగా తాటి చెట్టు ఎక్కే ందుకు వెళ్లగా,చెట్టు ఎక్కు తున్న క్రమంలో మోకు జారి కిందకు రావడంతో తీవ్ర గాయాలయ్యాయి.సమీపంలో ఉన్న స్థానికులు సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు

## స్నేహితుని కుటంబానికి ఆర్థిక చేయూత

ఆత్మకూర్(ఎస్),9మే,ప్రభాతవార్త:



అనారోగ్యంతో మృతి చెందిన బాల్య మిత్రుడి కుటుంబానికి పూర్వవిద్యార్థులు ఆర్థిక సహాయం అందించారు. ఆత్మకూర్(ఎస్) మండలంలోని నెమ్మికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 బ్యాచ్ పూర్వవిద్యార్థులు తమతో కలిసి చదవుకున్న ఎలుక సైదులు అనారోగ్యతో మరణించగా, విషయం తెలుసుకుని వారి కుటంబానికి గురువారం 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో పూర్వ మిత్రులు పేర్ల సైదులు, మారేపల్లి జగన్,మడ్డి విజయ్,గంపల కిరణ్, శివరాత్రి భవాని, ఇందిరా, సుధాకర్,రహీం బాషా,బొడ్డుపల్లి సైదులు,కొంతమంది మిత్రులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ పోలీసుల కవాతు

## -ఏసీపీ రమేష్ కుమార్, ఎస్ఐ తేజం రెడ్డి




మోటకొండూరు ప్రభాతవార్త:
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలకు పోలింగరుపై అవగాహన కల్పించేందుకే కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు ఏసీపీ రమేష్ కుమార్, ఎస్సై తేజం రెడ్డిలు తెలిపారు. ఎలాంటి ఘర్షణలకు పోకుండా ప్రజలు ఎన్నికలు నిర్వహణకు సహకరించాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బూర నర్సయ్య గౌడ్‌కి బీసీ సంఘం మద్దతు

## అధిక మెజార్టీతో గెలిపించుకుందాం

## పల్లగొర్ల మోదీరాందేవ్

వలిగొండ/భువనగిరి ప్రభాతవార్త:
భువనగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌కి బీసీ సంఘాలు మద్దతు తెలిపారు. భువనగిరిలో ఎస్‌వీ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర నర్సయ్య గౌడ్‌కు పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎంపీగా పని చేసిన అనుభవం, పార్లమెంట్‌లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు బడ్జెట్‌లో బీసీల వాటా కోసం కొట్లాడే నాయకుడు బూర నర్సయ్య గౌడ్‌ను భువనగిరిలో, దేశంలో బీసీ ప్రధానమంత్రిని చేసుకుందామన్నారు. ఈ సమావేశంలో భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్



సుర్వి శ్రీనివాస్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు గుండబోయిన శంకర్, కొత్తపెల్లి బాలకృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పట్టెం మధు, సంతోష్ కుమార్, నూచి రమేష్, కొడారి వెంకటేష్, పబ్బల ఎలేషా, పూస సాయిరాం, రాపోలు వినయ్, సంజయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# హోం మంత్రిని కలిసిన ఆలేరు అసెంబ్లీ కన్వీనర్

ఆలేరు ప్రభాతవార్త:



భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు ప్రచారంలో భాగంగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు మద్దతు కోసం గురువారం రాయగిరిలో జరిగిన జనసభ భారీ బహిరంగ సభకే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికారు.

# కొండాపూర్‌లో పెద్దమ్మ గుడి మూడో వార్షికోత్సవం

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండల కొండాపూర్ గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయ మూడో వార్షికోత్సవ సందర్భంగా గురువారం అమ్మవారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం బోనాల పండుగను ఘనంగానే నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు లింగాల సత్యం ఆధ్వర్యంలో తొట్టెల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు లింగాల సత్యం, కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేష్, తుర్కపల్లి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు పెండెం రవి, నాయకులు లింగాల



అంజయ్య, బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు బర్ల లచ్చయ్య, సింగం అశోక్, కోన్నే పాండు, కొండ శ్రీకాంత్, రావుల అనిల్, రాగుల పాండు, లింగాల నరేష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు డొంకెన శ్రీహరి, బీఆర్ఎస్ నాయకుడు కోనే కరుణాకర్, పోతరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచి సైనిక్ స్కూల్ ప్రవేశం పొందిన మనీష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మాజీ సైనికుడు లోడి రామకృష్ణ కుమారుడు లోడి మహేష్ హైదరాబాదు క్రాంతి కీన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతూ ప్రభుత్వం నిర్వహించిన ఆరవ తరగతికి సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షలో పాల్గొని ప్రతిభ కనబరిచి చిత్తూరు జిల్లాలోని కలికిరి సైనిక్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశం పొందారు. సైనిక్ సూన్కల్‌లో ప్రవేశం పొందిన లోడి మనీష్‌ను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

# సంక్షోభంలో పోచంపల్లి చేనేత వ్రస

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



పరిశ్రమ పోచంపల్లి మండల కేంద్రంలో చేనేత పరిశ్రమను పరిశీలించి కార్మికులతో వారి సమస్యలను తెలుసుకొని ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధాన చేనేత ఉత్పత్తి కేంద్రమైన పోచంపల్లిలో చేనేత పరిశ్రమ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈ సంక్షోభవం వల్ల ప్రాథమిక చేనేత సహకార సంఘంలో, ప్రైవేటు రంగంలో సుమారు రూ.200కోట్లకుపైగా చేనేత వస్త్రాలు పేరుకుపోయాయి. దీనికి ఫలితంగా తిరిగి కార్మకులకు పని కల్పించలేని దారుణమైన పరిస్థితి పోచంపల్లిలో నెలకొన్నదని, రాబోయే కాలంలో ఈ సంక్షోభం మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమను, కార్మికులను ఆదుకునే ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత పరిశ్రమ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోడే బాల నరసింహా, మంగళపల్లి శ్రీహరి, ఏలే బిక్షపతి, కోడం రమణ, ఎలిగేటి రాజశేఖర్, శ్రీధర్

# పోచంపల్లిలో పోలీసుల కవాతు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా ఎన్నికల నియమాలను ఉల్లంగిచ్చరాదని పోచంపల్లి పీఎస్ పరిధిలోని కప్రాయిపల్లి, పిల్లాయిపల్లి గ్రామ పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాములు, పోచంపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, వారి సిబ్బంది ఏఎస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను, పోలీస్ బలగాలతో శాంతి భద్రత కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి, ప్రజలందరూ మత ఓట్‌ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలతో సంభాషించారు. హాని కలిగించే సమస్యలు, స్థానిక ఇబ్బందుల గురించి తమ దృష్టికి తీసుకొని రావాలని తెలియజేశారు

# చల్లూరులో మిత్రురాలి కుటుంబానికి ప్రజా సేవా సమితి సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో బడే సాయమ్మ చనిపోగా గురువారం ప్రజా సేవ సమితి నుండి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, పరామర్శించి సేవ సమితి నుండి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ఉపాధ్యక్షులు దిడ్డిగ రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఏ ఆపద వచ్చినా పేద ప్రజలకూ సేవ సమితి ఉండగా ఉంటుందని, సేవ కార్యక్రమాలలో సేవ సమితి ముందూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి సభ్యులు, మటూరి బాలరాజు, ఎండీ.హుస్సేన్, బిమగాని మధు, గుంటి యాదగిరి, గుమ్ములా ప్రభాకర్, గుంటి కరుణాకర్, కుల పెద్దలు బడే పెంటయ్య, బడే లక్ష్మయ్య, ఎర్ర స్వామి, ఇంజ ఇస్తారి, గ్యార రాములు, కె.యాదగిరి, మహిళలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచాలి

### డిఎం అండ్ హెచ్‌వో కోటాచలం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 9 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం కోరారు. గురువారం స్థానిక ఏరియా హాస్పటల్ నందు జరిగిన సమన్వయ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులు, మరియు ప్రజారోగ్య విభాగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కలిసి సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని తెలియజేశారు. నమోదు కాబడిన ప్రతి గర్భిణీ ని పల్లె దవాఖానాల్లో పిహెచ్‌సిల్లో పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించడమే గాక సాధారణ ప్రసవాలు జరిగేందుకు, వారికి రక్తహీనత నివారణకు పోషకాహారం, సులభతరమైన వ్యాయామాల పట్ల అవగాహన కల్పించి ప్రతి ఒక్కరినీ ప్రభుత్వ ఆస్పత్రిలో కాను ్ప జరిగేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని వైద్యులు, సూపర్‌వైజర్లు, ఆశాలు ప్రోత్స హించాలని, వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులలో నూటికి నూరు శాతం సాధారణ ప్రసవాలు జరపాలని సమన్వయ కమిటి సమావేశంలో తెలిపారు. ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ



షుగర్, బిపి టెస్ట్‌లు, మహిళలలో సర్వైకల్ క్యాన్స ర్ మరియు పురుషుల్లో ఓరల్ క్యాన్స ర్ సంబంధించిన పరీక్షలను తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ జయ శ్యాంసుందర్, డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ నజియా,ఏరియా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, డెమో అంజయ్య, ఎస్‌వో వీరయ్య, ఏరియా హాస్పటల్ వైద్యులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, వివిధ భాగాల సిబ ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ద్వారా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయం

### సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ శ్రీనివాసరావు

*నేరేడుచర్లటౌన్ మే 9 ప్రభాతవార్త*

వేసవి కాలంలో దాహార్తిని తీర్చడం కోసం స్వచ్ఛంద సంస్థల ద్వారా మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని సోమప్ప ఆలయ కమిటి మాజీ చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. ఆయన గురువారం నేరేడుచర్లలో వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో, స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో సొంత ఖర్చులతో మజ్జిగ పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ వాసవి వనితాక్లబ్‌లు సేవా కార్య క్రమాలతో పాటు ప్రస్తుత వేసవి కాలంలో దాతల సహకారంతో ప్రజల, ప్రయాణీకుల దాహార్తిని తీర్చడం కోసం త్రాగునీరు, మజ్జిగ పంపిణీ చేయడం శ్లాఘనీయమన్నారు. ఈ కార్య క్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినర్సి ంహారావు,ప్రధాన కార్యదర్శి జూలూరు అశోక్, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మిప్రసన్న, ప్రధాన కార ్యదర్శి చెరుకు కవిత, కోశాధికారి గరిణె జ్యోతి, మాజీ అద్యక్షులు ఊటుకూరు నటరాజ్, కందిబండ



శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, మాజీ కోశాధికారి ఉప్పల పుల్లయ్య, పోతుగంటి సత్యనారాయణ, కట్టమూరి మధు, రాచకొండ రవికుమార్, కందిబండ రవీందర్, గుంటూరు శ్రీనివాస్‌తదితరులు పాల్గొన్నారు.

# టెట్‌పై విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి

*నేరేడుచర్లటౌన్ మే 9 ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన (టెట్) ఉపాధ్యాయ అర్హత పరీక్ష వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల చర్యలు తీసుకోవాలని టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.అక్కయ్యబాబు, మండల అధ ్యక్షులు వై.కృష్ణయ ్యబాబులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదంటూ ఏప్రిల్ 8న ఎన్ సి టి ఈ పంపిన వివరణ లేఖను ఎందుకు వెల్లడించలేదని విమర్శించారు. ఉపాధ్యాయులందరు టెట్‌కు దరఖాస్తు చేసుకునే విధంగా చేసిన విద్యాశాఖ కమీషనర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 8న వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా రహస్యంగా ఉంచి ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురి చేయడంతోపాటు, అందరు దరఖాస్తు చేయడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని ఆరోపించారు. తక్షణమే కమీషనర్‌ను ఆ బాధ ్యతల నుండి తప్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్ సి టి ఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకొని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని కోరారు. బాషా పండితులకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ వారికి 2010కి ముందు నియామకం అయిన ఎస్ జి టిలకు టెట్‌నుండి మినహాయిస్తూ బదిలీల, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని విద్యా సంవత్స రం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యా వలంటీర్ల నియామకం చేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్స న్స్‌ను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కాసోజు శంకరమ్మ, పలువురు బిఆర్‌ఎస్ నేతలు

### - హైద్రాబాద్‌లో ఏఐసిసి ఇంఛార్జ్ దీపాదాస్‌మున్షీ, మంత్రి ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

### - పార్టీలో చేరిన మాజీ ఎంపిపిలు, మాజీ మున్సిపల్ చైర్మన్, ఇతర నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ మే 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో టిఆర్‌ఎస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేసిన మలిదశ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి మాతృమూర్తి కాసోజు శంకరమ్మ గురువారం హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏఐసిసి ఇంఛార్ జ దీపాదాస్‌మున్షీ, నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెతోపాటు మాజీ మున్సి పల్ చైర ్మన్ జక్కుల వెంకయ ్య, మాజీ ఎంపిపిలు నర్సి ంగ్ వెంకటేశ్వర్లుగౌడ్, అన్నెం శౌరెడ్డి, కౌన్సి లర్ జక్కుల వీరయ్య, బిఆర్‌ఎస్ నాయకులు తండు సాయిరాంగౌడ్, మైనార్టీ నాయకులు జెసిబి ఎండి.షఫీ, మోయిన్, ఇలవల గోపిరెడ్డి, గొల్ల గోపు నవీన్, జోగు రవీందర్‌రెడ్డి, ఈద శివారెడ్డి, నందిగామ శంభయ ్య, ముస్తఫా తదితరులు భారీ సంఖ్యలో బిఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, తన్నీరు మల్లికార్జున్, గెల్లి రవి, చావా కిరణ ్మయి, చక్కెర వీరారెడ్డి, జక్కుల మల్ల య్య తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# శ్రీసాయినాధునికి వైభవంగా లక్ష మల్లెలతో అర్చనలు

*మేళ్లచెరువు మే 9 ప్రభాతవార్త*




స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో 23వ వార్షికోత్స వ కార్య క్రమాలలో భాగంగా లక్ష మల్లె పూలతో అర్చనలు, అభిషేకములు, పారాయణములు, విశేష పూజ లు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, పల్లకీ సేవలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీసాయిబాబా ఆలయ ప్రాంగణంలోవేంచేసియున్న అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామివారి శాంతి కళ్యాణోత్స వ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. గణపతి ఆరాధన, పుణ్యాహవాచనం, కంకణధారణ, రక్షాబంధనం, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, హారతులు, గుడి సేవలు శాస్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధన ంజ యశర ్మ, సురేంద్రశర్మ, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్ల సమీక్ష

*హుజూర్‌నగర్‌టౌన్ మే 9 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లి మండలంలో మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్స వాలు ఈనెల 21 నుండి 26 వరకు నిర్వహించనున్నారు. కళా ్యణ మహోత్స వాల సందర్భంగా దేవాలయంలో ఏర్పాట్ల విషయమై గురువారం హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆ ర్ ్డవో వి.శ్రీనివాసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్స వాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి ఇబ ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్య క్రమాలలో నల్లగొండ దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ మహేంద్రకుమార్, , సిఐ చరమందరాజు, మఠంపల్లి తహసిల్దార్ మంగ, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, దేవస్థాన ఈవో నవీన్‌కుమార్, వివి ధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యతోనే ప్రగతి

### విద్యాబోధనలో గుణాత్మక మార్పులు తెచ్చాం

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**




**ప్రభాతవార్త సూర్యాపేట:** విద్యతోనే ప్రగతిని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యానందించి జిల్లాలో మంచి ఫలితాలు సాధించామని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో 10/10 జీ.పి.ఏ సాధించిన ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదిలో ప్రత్యేక తరగతులు చేపట్టి నాణ్యమైన విద్యానందించామని, పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టామని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందాలన్నదే లక్ష్యం కాగా ఆదిశగా ముందస్తు ప్రణాళికతో విద్యాబోధనలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని ముఖ్యంగా మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులను నియమించి అన్ని పాఠశాలల్లో విద్యాబోధన విధానాన్ని మరింత మెరుగు పరిచామని అన్నారు. జిల్లాలో అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగింది, పది ఉత్తీర్ణత విద్యార్థులు తొలి మెట్టుగా గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జిల్లాలో 354 మంది విద్యార్థులు 10/10 జీ.పి.ఏ సాధించడం అంటే సాధారణ విషయం కాదని ప్రభుత్వ పాఠశాలలో మున్ముందు ఇదే తరహాలో ఉత్తీర్ణత శాతం సాధించాలంటే ఉపాధ్యాయులు సమిష్టి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయిలో జిల్లా 6వ స్థానాల్లో నిలిచిందని మున్ముందు రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేలా విద్యార్థులకు గుణాత్మక విద్యానందించాలని సూచించారు. జిల్లాలో విద్యార్థులకు మెరుగైన విద్య కోసం 480 కేంద్రాల్లో ఇన్‌స్పెక్షన్ చేయించాలని విద్యార్థులు మొదటి, రెండో స్థానాలకు చేరుకున్నారని వివరించారు. నేను కూడా గ్రామీణ ప్రాంతం రైతు కుటుంబ నుండి రావడం జరిగిందని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో విద్యాబోధన జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట డివిజన్ పరిధిలో మంచి మార్కులు సాధించిన 193 మంది విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మోమెంటో, శాలువలతో ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యాశాఖ అధికారి అశోక్‌కు ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.శైలజా, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా ఎస్‌హెచ్ రాహుల్ బొజ్జ నియామకం




**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** గురువారం రాహుల్ బొజ్జ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నామినేషన్ల చివరి రోజు కార్యక్రమానికి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగని అధికారి చాంబర్‌కు నామినేషన్ల పరిశీలనకు రాగా, జిల్లా కలెక్టరన, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్-నల్లగొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అంతకుముందు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ సైతం ఎన్నికల పరిశీలకులకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు రాహుల్ బొజ్జ, సీనియర్ ఐఏఎస్ అధికారి జిల్లాలో శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికను పరిశీలిస్తారు. వీరు 9866377107 సెల్ ఫోన్ నెంబర్‌లో అందుబాటులో ఉంటారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు, వరంగల్ - ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జే శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలకు పోలీస్ అధికారులు సిద్ధంగా ఉండాలి




- ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీస్
- జిల్లా ఎస్పి చందనా దీప్తి

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ఫ్రీ అండ్ ఫేర్ నిర్వహణే లక్ష్యంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కేంద్ర బలగాల అధికారులు, జిల్లా పోలీసు అధికారులు ఎన్నికల నిర్వహణకు ముందస్తుగా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలు, ఆయా విధులలో ఉన్న పోలీస్ అధికారుల బాధ్యతలు, చేట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు. ఎలక్షన్స్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని, ఎలక్షన్స్ సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు, పోలింగ్ కేంద్రాల దగ్గరా పాటించాల్సి న నియమాలను తెలియజేశారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల లోపల ఎవ్వరినీ రానివ్వకూడదని ఓటు హక్కు వినియోగించుకోనే వారు పోలింగ్ కేంద్రాలకు ఎట్టి పరిస్థితిలో సెల్ ఫోన్లు, ఇతర హాని కలిగించే వస్తువులు తీసుకురాకుండా జాగ్రత్తగా తనిఖీ చేయాలని అన్నారు. రూట్ మొబైల్ అధికారులు డిఆర్‌సి సెంటరన నుండి ఈవీఎంలు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్‌కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డిఆర్‌సి సెంటర్‌కు చేరేవరకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈవీఎంలను వదిలి వెళ్లరాదన్నారు. ఏదైనా సమస్య వస్తె వెంటనే సంబంధిత అధికారులు సమాచారం అందించాలని అన్నారు. ఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ రూట్‌లలో ఏదైనా ఇన్సిడెంట్ జరిగితే క్షణాలలో రూట్ మొబైల్ టీమ్‌లు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించగలగాలి అని అందుకు లోకలన ఎస్సై, రూట్ మొబైల్ ఇంచార్జి అధికారి కమ్యూనికేషన్‌లో ఉంటూ కో ఆర్డినేషన్ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్ లను, వాటి పరిధిలోకి వచ్చే గ్రామాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలను, అక్కడ నియమించిన పోలీస్ అధికారుల వివరాలను పరిశీలించి ఆయా రూట్‌లలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో తీసుకోవాల్సి న జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్‌ల యస్.హెచ్.ఓ, మొబైల్ రూట్ ఇంచార్జిలు సంబంధిత రూట్ అధికారుల మొబైల్ నంబరు తప్పనిసరిగా ఉంచుకోవాలి అని ఏదైనా సమస్య వస్తె వెంటనే సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌బిఎన్ కమాండెంట్ పెమ్ తుండిక్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి రాములు నాయక్, అడిషనల్ ఎస్పీ డిటీసీ రమేష్,యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరామ్ రెడ్డి, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, మిర్యాలగూడ బిజ డిఎస్పీ రాజశేఖర్ రాజు, సైబర్ క్రైమ్ డిఎస్పీ లక్ష్మీ నారాయణ, సిఐలు, ఎస్సైలు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## ఈ నెల 13 వరకు రాజకీయ పరమైన బల్క్ ఎస్ఎంఎస్‌లపై నిషేధం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**

**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి:** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి పోటీలో ఉన్న అభ్యర్థులు గాని, రాజకీయ పార్టీలు గానీ ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వకూడదని, ఒకవేళ ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించినట్లయితే చట్టరీత్యా ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకోబడుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, ఆయా రాజకాయ పార్టీలు, అలాగే మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు సైతం దృష్టిలో ఉంచుకొని 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఎలాంటి బల్క్ ఎస్ఎంఎస్‌లు ఇవ్వవద్దని కోరారు.



## సజావుగా హోమ్ ఓటింగ్ నిర్వహణ



### హోమ్ ఓటింగ్ ద్వారా జిల్లాలో 665 మంది పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు**

**ప్రభాతవార్త సూర్యాపేట:** జిల్లాలో ఈ నెల 13న జరిగే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు తేదీ 3.5.2024 నుండి 8.5.2024న మూడు రోజులలో ఆయా నియోజక వర్గాలలో ఎక్కడకూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావు తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఆయా నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా మూడు రోజులలో కలిపి నల్లగొండ పార్లమెంటన పరిధిలో 542 మందికి గాను 526 మంది హోమ్ ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. నియోజక వర్గాల వారీగా హుజుర్ నగర్‌లో 232 మందికి గాను 225 మంది, కోదాడలో 150 గాను 147 మంది, సూర్యాపేటలో 160 మందికి గాఉన 154 మంది వినియోగించుకున్నారని అలాగే భువనగిరి పార్లమెంట్ పరిధిలో 150 మందికి గాను 139 మంది వినియోగించు కున్నారని జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల పరిధిలో మొత్తం 692 మందికి గాను 665 మంది హోమ్ ఓటింగ్ వినియోగించుకున్నారని జిల్లాలో 96.10 శాతం హోమ్ ఓటింగ్ నమోదు అయిందని 27 రూట్లలో 29 బృందాలు ఓటింగ్ నిర్వహణ చేపట్టాయని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మంటలు అంటుకొని రైతు మృతి





చెన్నారావుపేట, మే 9, ప్రభాతవార్త

వ్యవసాయ బావి వద్ద మంటలు అంటుకొని రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గురువారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు(72) అనే రైతు తన చేనులోని మొక్కజొన్న చొప్పకాలపెడుతుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ప్రకాష్‌రావు అనే వ్యక్తి మొక్కజొన్న చేనుకు మంటలు అటుకోగా మంటలు ఆర్పే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడికి భార్య కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. కాగా వ్యవసాయ బావి వద్ద మంటల్లో ప్రమాదవశాత్తు రైతు మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. ఇట్టి ఘటనపై మృతుడి భార్య అల్లంనేని లక్ష్మి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు.

– రైతు మృతిపట్ల మాజీ ఎమ్మెల్యే విచారం....

రైతు అకాల మృతి పట్ల నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన అల్లంనేని పాపారావు అనే రైతు వ్యవసాయ బావి వద్ద ప్రమదవశాత్తు మంటలు అంటుకొని మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సంఘటన స్థలానికి చేరుకొని రైతు మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, మాజీ ఎంపిపి జక్క అశోక్‌యాదవ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, క్లస్టర్ బాధ్యులు బద్దునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర సుదర్శన్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, కేశవరెడ్డి దేవ్‌సింగ్, రవి తదితరులు ఉన్నారు.

# విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

## గూడూరులో విశాదం

గూడూరు, మే 9, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గూడూరు పట్టణంలో విశాదం నింపింది. పట్టణంలోని ప్రధాన రహదారిపై బుధవారం రాత్రి ఈ సంఘటన జరిగింది. గూడూరులో కంగన్‌హాల్ వ్యాపారి గంప యుగంధర్ పెద్ద కుమారుడు గంప సౌమితేష్ అలియాస్ సాయి (26) తమ ఇంటి వద్ద ప్రమాద వశాత్తు విద్యుత్‌ఘాతానికి గురై మృతి చెందాడు. ఆరోజు రాత్రి సౌమితేష్ ఇంటి స్లాబ్‌పైకి వెళ్లిన సమయంలో సంభవించిన గాలి దుమారానికి స్లాబ్ పిల్లర్‌పై ఉన్న ఇనుపరాడ్ పక్కనే ఉన్న 11 కెవి విద్యుత్ లైన్‌పై పడింది. ఆ రాడ్ ప్రమాదవశాత్తు సౌమితేష్ చేతికి తగలడంతో ఆయన విద్యుదా ఘాతానికి గురై మృతి చెందాడు. పట్టణవాసులందరికీ సుపరిచితుడుగా ఉన్న సౌమితేష్ హఠాన్మరణం పలువురిని కంటతడి పెట్టించింది. పట్టణంలోని శివాలయం, లక్ష్మీనారాయణస్వామి దేవాలయాల్లో ఏ దైవ కార్యక్రమం జరిగినా అందరితో పాటు హుషారుగా పనులు చేసే సౌమితేష్ మరణ వార్త మిత్రులను కలచి వేసింది. కుటుంబ సభ్యులు, సమీప బంధువులు కన్నీ రువ ఋన్నీరుగా విలపించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధు మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య సౌమితేష్ అంత్యక్రియలు నిర్వహించారు. తనయుడికి తండ్రే తలకొరివి పెట్టే విధంగా వచ్చిన పరిస్థితి చూసి స్థానికులు విలపి ంచారు. కాగా తండ్రి యుగంధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నగేష్ తెలి పారు. ఇదిలా ఉండగా పలువురు స్థానిక ప్రముఖులు సౌమి తే ష్‌కు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# కాపర్‌వైర్ దొంగతనం కేసులో నింధితులు అరెస్టు

ఏటూర్‌నాగారం, మే 09, ప్రభాతవార్త:

ఈనెల 3వ తేదీన దేవాదుల పంప్‌హౌస్ వద్ద ఉన్న గంగారం సబ్ స్టేషన్‌లో సుమారు 300 మీటర్ల కాపర్ వైర్ దొంగిలించిన 5 మంది దుండగులు గురువారం పోలీసులకు పట్టుబడ్డారు. ఏటూర్‌నాగారం సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం ......పస్రాపూర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహింస్తుండగా కమలాపురం నుండి రెండు ద్విచక్ర వాహనాలపైన ఐదుగురు వ్యక్తులు వస్తున్నారని, అనుమానస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని విచారించడం జరిగిందని ఈ ఐదుగురు వ్యక్తుల్లో నిమ్మల వినయ్ కుమార్ అనే వ్యక్తి పాత నేరస్తుడని, అతని వద్ద ఒక కత్తి కూడా ఉందని తెలిపారు. ఈ మేరకు ఐదుగురిని పూర్తి స్థాయిలో విచారించగా, ఈ నెల 3వ తేదీన కన్నాయిగూడెం మండల పరిధిలోని దేవాదుల పంప్ హౌస్ వద్ద ఉన్న గంగారం కరెంట్ సబ్ స్టేషన్‌లో ప్రవేశించి అక్కడ విధుల్లో ఉన్నటువంటి సిబ్బందిని కొట్టి, బెదిరించి అక్కడున్నటువంటి 300 మీటర్ల కాపర్ వైర్ దీని విలువ రూ. 50000 వేల విలువగల కాపర్ వైర్‌ను దొంగింలించి అట్టి కాపర్‌వైర్‌ను కమలాపురంలో కాల్చి కాల్చగా వచ్చిన కాపర్ తీగను బొరె నర్సాపూర్‌లో పాత ఇనుప సామాను కొనే దండుగుల లక్ష్మయ్య అనే వ్యక్తికి కిలో రూ. 500 చొప్పున 51 కిలోల కాపర్ తీగను అమ్మి అతని వద్ద నుండి రూ. 25000 తీసుకున్నారని తెలిపారు. కాపర్‌వైర్‌ను అమ్మగా వచ్చినటువంటి రూ 25వేలను ఈ ఐదుగురు వ్యక్తులు నిమ్మల వినయ్ కుమార్ పుట్టిన రోజు ఉండటంతో అట్టి డబ్బును జల్సా చేశామని ఒప్పుకున్నారని తెలిపారు. దొంగతనం చేసిన వ్యక్తులలో ఎ1 కమలాపురం, గొల్లవాడకు చెందిన నిమ్మల వినయ్ కుమార్ (చింటు), ఎ2, కమలాపురం, మంగపేట గ్రామం ఎస్‌కె. పాషా తండ్రి నాగుల్‌మీరా 24 సంవత్సరాలు వృత్తి మేస్త్రి, ఎ3 కమలాపురం గ్రామం పండి మాధవరావు తండ్రి గురవయ్య, 21 సంవత్సరాలు విద్యార్థి, మోట్లాగూడెం మల్లూరు గ్రామానికి చెందిన పోలుగుపల్లి సాయి కిషోర్ తండ్రి సత్తిబాబు 22 సంవత్సరాలు ఏ4గా, కమలాపురానికి చెందని శశి తండ్రి జగన్ మోహన్ 19 సంవత్సరాలు ఏ5లుగా గుర్తించి కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.



# కాంగ్రేస్ పార్టీలో చేరిన పీఏసీఎస్ ఇంచర్ల చైర్మన్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మార్నేని

ములుగు, మే 9, ప్రభాతవార్త : ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు గురువారం బిఆర్ఎస్ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రేస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ఆరు గ్యారంటీలు అమలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు సేవ చేసే అవకాశం కోసం పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# ఘనంగా అమావాస్య ప్రత్యేక పూజలు

## స్వామి అమ్మవార్లకు లక్షపుష్పార్చన



నార్కట్‌పల్లి, మే 9 ప్రభాతవార్త

భక్తుల కొంగుబంగారంగా నిలుస్తూ కోరిన కోరికలు తీర్చుతున్న మహిమాన్విత శైవక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి నెల అమావాస్య జాతర ఇక్కడి ప్రత్యేకత.అమావాస్య రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి సన్నిధిలో నిద్రించడం వలన మానసిక ప్రశాంతత కలగడంతో పాటు అనారోగ్య సమస్యలు తీరుతాయని భక్తుల నమ్మిక. వేసవి తాపంతో పాటు పిల్లలకు వేసవి సెలవులు రావడంతో చెర్వుగట్టుకు భక్తుల పోటెత్తారు.ఉదయం నుండి నిత కైంకర్యాలు నిర్వహించిన ఆలయ అర్చకులు సాయంకాలం స్వామి వారి మహా మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన సింహాసనంపై స్వామి అమ్మవార్లను వేంచేయింపచేసి అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తుల ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణల మధ్య లక్షపుష్పార్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.రామలింగేశ్వర భక్త మండలి ఆధ్వర్యంలో రాత్రంతా స్వామి వారి భజనలు నిర్వహించారు. గుట్టపైకి భక్తులు పోటెత్తడంతో ఎక్కడా కూడా ఇసుక వేసినా రాలనంత జనంతో జనసంద్రాన్ని తలపించింది.గట్టుపై, ఘాట్ రోడ్డుపై మెట్ల్పై కూడా భక్తులు రాత్రి నిద్రచేశారు.చిన్నా పెద్దా అందరూ భక్తితో స్వామి వారి నామస్మరణ చేస్తూ తమ తమ మొక్కులు తీర్చమని ఆ భోళా శంకరుణ్ణి ప్రార్ధిస్తూ శివనామస్మరణ చేశారు.



# ఇసుక తవ్వకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## లోతుగా తవ్వకాలు జరిపినట్లు గుర్తించిన అధికారులు

ఏటూర్‌నాగారం, మే 09, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఇసుక క్వారీల యజమానులు గోదావరిలో ఇష్టానుసారంగా పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరిపితే ర్యలు తప్పవని విజిలెన్స్ ఏజి హరిచంద్ర ప్రసాద్ హెచ్చరించారు. ఇసుక క్వారీలలో పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం అందడంతో గురువారం విజిలెన్స్ ఇన్విరాల్మెంట్ ఏజి హరిచంద్ర ప్రసాద్ ఇతర అధికారులతో కలిసి ఏటూర్‌నాగారంలోని పలువురికి చెందినటువంటి మూడు ఇసుక క్వారీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విజిలెన్స్ ఏజి హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు లోతుగా తీయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందన్నారు. పట్టా భూములు ఎక్కడి వరకు హద్దులున్నాయో అక్కడి వరకే ఇసుక తవ్వకాలు జరపాలని ఆదేశించారు. అలాగే రోజుకు లారీలతో ఎన్ని లోడ్‌ల ఇసుక తరలిస్తున్నారని ఆరా తీశారు. ఇసుక తోడితే భూమి కనిపించాలని కానీ, నీరు రావడం ఏమిటని క్వారీల యజమానులను ప్రశ్నించారు. అంటే మీరు ఎంత లోతుగా తవ్వకాలు జరుపుతున్నారనే విషం ఇట్టే అర్ధమవుతుంన్నారు. ఈ సందర్బంగా లోడింగ్, అన్‌లోడింగ్ వివరాలను తెలుసుకున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడి మైనింగ్ జయరాజ్, ఏడి మైన్ సర్వేయర్ శైలజ, ఏడి ఆర్ఐ రాంమ్మూర్తి, గిర్దావర్ (ఆర్) కిరణ్ కుమార్, మండల సర్వేయర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## అగస్త్య హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మోత్కూర్ ప్రభాతవార్త:

మోత్కూర్‌లోని ఆరెగూడెం రోడ్డుకు అగస్త్య హాస్పిటల్‌ను గురువారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాంతంలో పెద్ద ఆసుపత్రులు లేనందున పరిసర గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. ఈ ప్రాంత ప్రజల అభిమానం పొందే విధంగా పనిచేసే వారికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు గుర్రం కవిత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీ నరసింహ రెడ్డి, పుర ఉపాధ్యక్షుడు బి.వెంకటయ్య, ఒకటో వార్డు కౌన్సిలర్ పురుగుల



వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు పైల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు జి.రామచంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టంపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మట్టంపల్లి మే 9 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలుచెన్నూర్రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద మహిళలకు చీరల పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ మే 9 ప్రభాతవార్త



మదర్స్ డే పురస్కరించుకొని హుజూర్‌నగర్ పట్టణ వాసవి సేవ కమిటి ఆధ్వర్యంలో గురువారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పట్టణ ప్రముఖులు ముక్క నరి స్ంహారావు రాజ్యలక్ష్మి దంపతులు ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార ్యక్రమంలో హుజూర్‌నగర్ వాసవి సేవ కమిటి అధ్యక్షులు ముక్కు ఫృధ్వికుమార్, మహిళ విభాగం అధ్యక్షురాలు తమ్మన సుజాత, ఊరె వెంకయ్య, తమ్మన నాగేశ్వరరావు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, ఝాన్సీ, రాణి తదితరులుపాల్గొన్నారు.

## తూకాల్లో శఠగోపం .

### -రైతుల నిలదీతతో నీళ్లు నవిలిన నిర్వాహకులు



అడ్డగూడూరు ప్రభాతవార్త:

ఆరుగాలం పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాల్సిన ఐకేపీ నిర్వాహకులు తూకాల్లో శఠగోపం పెడుతున్నారని ఆరోపిస్తూ కోటమర్తి గ్రామ రైతులు గురువారం కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేశారు. ఐకేపీ ధాన్యం కొనుగోలు దారులు కాంటాను మార్పిడి చేసి తూకం వేస్తున్నారని, రైతులు నిర్వాహకుల కాంటాపై 20 కేజీల బాటును తూకం వేయగా 19.500 గ్రాములు చూపడంతో రైతుల నిలదీతతో ఐకేపీ నీళ్లు నవిలారు. ఒక బస్తాకు 40 కిలోలు, బస్తా బరువు 750 గ్రాములు కలిపి 40.750 కిలోలు తూకం వేయాల్సి ఉండగా, 41.150 కిలోలు తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. దీనివల్ల క్వింటాలుకు రెండు కేజి వరకు నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకొని రైతులు మోసపోకుండా చూడాలని డిమాండ్ చేశారు.. దీనిపై ఏపీఎంను వివరణ కోరగా కొన్ని సందర్భాల్లో కాంట ఎత్తుపల్లాల్లో ఉంచి తూకం వేసిన సందర్భాలలో తూకాలలో స్వల్ప తేడా చూపిస్తుంది తప్ప ఎటువంటి తూకంలో పొరపాటు జరగలేదు. ప్రభుత్వ నిబంధన మేరకు ధాన్యం తూకం జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వాసవీమాత ఆలయంలో స్వరూపరాణి ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, మే 9 ప్రభాతవార్త:

స్థానిక సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయంలో వాసవి పారాయణ ప్రచార సేవా సమితి వ్యవస్థాపకురాలు గురుసేవారత్న జూలూరి స్వరూపరాణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గోపూజ, అభిషేకాలు వాసవిమాత అష్టోత్తరం, కుంకుమార్చన తదితర పూజ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వాసవిమాత చరిత్రపై చేసిన ప్రవచనాలు ఆకట్టుకున్నవి. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణాధ్యక్షుడు ఊరె జనార్ధన్, నీల లక్ష్మయ్య, చందా ధనుంజయ ్య, తోట నర్సింహ, ఊరె ధనలక్ష్మి, దుండిగళ్ల చంద్రకళ, బండారు జయశ్రీ, గుమ్మడవెల్లి గీత, చందా పద్మ, హారతి, దుండిగళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి, మే 9, ప్రభాతవార్త:



పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలో విధుల నిర్వహణలో భాగంగా అరుణాచలం ప్రదేశ్ నుండి వచ్చిన ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ సిబ్బందికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మల్లెల వందన ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కొంత మందికి వాతావరణ మార్పుల కారణంగా చిరు వ్యాధులను గుర్తించి చికిత్స నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎచ్‌వో మలోతు బిచ్చునాయక్, నర్సింహారెడ్డి, పొన్నం విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బుధవారం గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌటే లక్ష్మణ్ పద్మ దంపతులు ఇటీవల మరణించిన మామిడి పెంటయ్యకి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గౌటే బాలమల్లయ్య, సున్నంబట్టి రాజు, మామిడి రాజు, మామిడి మల్లేష్, గౌటే ప్రశాంత్, కాకల్ల ఉపేందర్, గౌటే కృష్ణ, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలలో సాయుధ బలగాల కవాతు

నాగారం, మే 9, ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ మండల పరిధిలోని సమస్యత్మక గ్రామాల్లో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం మడల పరిధిలోని వర్ధమానుకోట మాచిరెడ్డిపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించుకునేందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఇక్కరు సహకరించాలని కోరారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.